విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మార్చరూ....

గొట్టిపల్లిలో లో ఓల్టేజి సమస్య

విశాలాంధ్ర - ఆనందపురం: విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ లోడు సరిపోకపోవడంతో ఎప్పుడు విద్యుత్ ఉంటుందో తెలియని పరిస్థితి నెలకొందని గ్రామస్తులు వాపోతున్నారు. గొట్టిపల్లి పాత వాటర్ ట్యాంక్ (స్కూల్) దగ్గర ఉన్న విద్యుత్ వినియోగ దారులకు కావలసిన ట్రాన్స్‌ఫార్మర్ లోడ్ సరిగా లేకపోవడంతో లో వోల్టేజ్ సమస్య తలెత్తుతోంది. ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లు, ఫ్రిజ్ ఇతర ఎలక్ట్రికల్ వస్తువులు ఎప్పటికప్పుడు కాలిపోతు న్నాయని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతే కాకుండా ట్రాన్స్‌ఫార్మర్ కెపాసిటీ కూడా సరిపడకపోవడంతో ఎప్పటికప్పుడు కరెంటు పోతుండడంతో విద్యుత్ వినియోగదారుల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత ఏడాది నుండి ఇదే పరిస్థితి నెలకొన్నా సంబంధిత అధికారులకు తెలియజేసినప్పటికీ ప్రయోజనం లేకపోయిందని గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

నేడు ఇండిపెండెంట్ అభ్యర్థి గుంటూరు నామినేషన్

విశాలాంధ్ర - పెందుర్తి: పెందుర్తి అసెంబ్లీ నియోజకవర్గం నుండి ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న విశాఖ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, ఏపీ గిడ్డంగుల శాఖ మాజీ డైరెక్టర్ గుంటూరు వెంకట నరసింహారావు శుక్రవారం ఉదయం నామినేషన్ వేయనున్నారు. తన అభిమానులు, మద్దతుదారులు, మహిళా సంఘాలతో కలిసి ఉదయం 10 గంటల సమయంలో స్వగ్రామం సరిపల్లి నుండి ర్యాలీగా పెందుర్తి చేరుకోనున్నారు. గత నెల 21న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన గుంటూరు వెంకట నరసింహారావు గతంలో ఉన్న పరిచయాలతో పెందుర్తి, సబ్బవరం, పరవాడ మండలాల్లో చురుగ్గా ఎన్నికల ప్రచారం సాగిస్తున్నారు. ఇప్పటికే పార్టీల కతీతంగా పలువురు నాయకులు ఆయనకు సంఘీభావం తెలియజేశారు. మరోవైపు వ్యూహా త్మకంగా తన ఎన్నికల జెండాను రూపొందించిన గుంటూరు వెంకట నరసింహారావు వేగంగా ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు, వైయస్ రాజశేఖర్ రెడ్డి, ద్రోణంరాజు సత్యనారాయణ, ఎస్ఆర్ఏఎస్ అప్పలనాయుడు, గుంటూరు రాంబాబు, వంగవీటి మోహన్ రంగా, గుడివాడ గురునాథరావు తదితర ప్రముఖులతో కూడిన గుంటూరు ఎన్నికల జెండా ప్రజలను విశేషంగా ఆకర్షిస్తోంది. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ గతంలో తాను చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలే ఎన్నికల్లో తన గెలుపుకు దోహదపడతాయని పేర్కొన్నారు.

మొదలైన నామినేషన్ల సందడి...

విశాఖ పార్లమెంటు స్థానానికి 3 నామినేషన్లు

4 శాసనసభ నియోజకవర్గాల్లో 7 నామినేషన్లు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: సార్వత్రిక ఎన్నికలకు కీలక ఘట్టం మొదలైంది. గురువారం నామినేషన్ల సందడి నెలకొంది. తొలి రోజు నామినేషన్లు అంతంతమాత్రంగానే దాఖలయ్యాయి. విశాఖపట్నం పార్లమెంట్ నియోజకవర్గానికి తొలి రోజు ముగ్గురు నామినేషన్లు దాఖలు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి డా.ఎ.మల్లిఖార్జున తెలిపారు. గురువారం ఉదయం కలెక్టర్ ఛాంబరులో పార్లమెంట్ అభ్యర్థుల నుండి నామినేషన్లను జిల్లా ఎన్నికల అధికారి, పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి స్వీకరించారు. స్వతంత్ర అభ్యర్థిగా వడ్డీ హరి గణేష్ తొలి నామినేషన్‌ను రిటర్నింగ్ అధికారికి అందజేయగా, రెండవ నామినేషనును ప్రజాశాంతి పార్టీ నుంచి కె.ఎ.పాల్ తన నామినేషనును పార్లమెంట్ నియోజకర్గ రిటర్నింగ్ అధికారికి అందజేసారు. మూడవ అభ్యర్థిగా పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా తరపున పొలమరశెట్టి సత్యవతి ఒక్కో నామినేషనును దాఖలు

చేశారు. జిల్లా రెవిన్యూ అధికారి, ఏఈఆర్‌ఓ కె.మోహన్ కుమార్ నామినేషన్ల ప్రక్రియ జరిపించారు. ఇటు అసెంబ్లీ నియోజకవర్గాల్లో నామినేషన్ల తొలి రోజు అంతంత మాత్రంగానే దాఖలు చేశారు. జిల్లాలోని 4 శాసనసభ నియోజక వర్గాల్లో 7 నామినేషన్లు దాఖలు అయినట్లు అధికారులు తెలిపారు. భీమిలి శాసనసభ నియోజక వర్గం నుంచి గంటా శ్రీనివాసరావు, గంటా రవితేజా తెలుగుదేశం పార్టీ నుంచి రెండేసి సెట్లను భీమిలి రిటర్నింగ్ అధికారి యస్.భాస్కర్ రెడ్డికి అందజేశారు. విశాఖపట్నం ఉత్తరం శాసనసభ నియోజక వర్గం నుంచి నవభారత్ నిర్మాణ సేవా పార్టీ తరపు అభ్యర్థిగా చింతాడ సూర్యం తన నామినేషనును రిటర్నింగ్ అధికారి డి.అఖిలకు అందజేయగా, జాతీయ జనసేన పార్టీ నుంచి వి.జగదీష్ ఒక్కో నామినేషన్‌ను అందజేసారు. గాజువాక నియోజక వర్గం నుంచి జాతీయ జనసేన పార్టీ తరపున పల్లి శ్రీనివాస రావు, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా తరపున పెబ్బిలి సత్యనారాయణ మూర్తి, పెందుర్తి నియోజక వర్గం నుంచి బంగారి రమణ బహుజన సమాజ్ పార్టీ తరపున ఒక్కో నామినేషనును దాఖలు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి ఆ ప్రకటనలో వివరించారు.

చలివేంద్రం ఏర్పాటు

విశాలాంధ్ర - సాగర్‌నగర్: జీవీఎంసీ 8వ వార్డ్ పరిధిలో సుభాష్ నగర్ బస్ స్టాప్ వద్ద స్థానికుడు కాకర్ల త్రినాధరావు ఆధ్వర్యంలో చలివేంద్రం బుధవారం ప్రారంభమైంది. కార్పొరేటర్ ఎల్.అప్పారావు, సాగర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు వి.శ్రీరామ వర్మ చేతుల మీదుగా చలివేంద్రాన్ని ప్రారంభించారు. వేసవి కాలం ఉన్నంత వరకు మజ్జిగతో పాటు మంచినీళ్ల కూడా ఏర్పాటు చేస్తామని నిర్వాహకుడు కాకర్ల త్రినాధరావు తెలిపారు.

గాజువాకలో విస్తృత తనిఖీలు

విశాలాంధ్ర - గాజువాక: స్టేటిక్ సర్విలేన్స్ టీమ్ అగనం పూడి టోల్గేట్ సమీపంలో టీం లీడర్ సిహెచ్ రామ నారాయణ, హెడ్ కానిస్టేబుల్ కే.అప్పారావు ఎలక్షన్ విధులలో భాగంగా గురు వారం పెద్దఎత్తున కార్లు మొదలైన వాహనాలను తనిఖీలను చేశారు. ఈ సందర్భంగా టీం లీడర్ సిహెచ్ రామనారాయణ మాట్లాడుతూ రిటర్నింగ్ ఆఫీసర్ ఆదేశాల మేరకు అనుమాన స్థితిలో ఉన్న వాహనాలను రోజుకి 50 వాహనాలకు పైబడి తని ఖీలు చేయడం జరుగుతుందని, ఒక వాహనంలో 50 వేల రూపాయలు మినహా ఉన్నట్లయితే నగదును సీజ్ చేయనున్నట్లు తెలిపారు.

వైసీపీలో చేరిన నాయి బ్రాహ్మణ సామాజిక వర్గం

విశాలాంధ్ర - పీఎం పాలెం: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వివక్ష చూపని పాలనకు, భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు అవినీతి రహిత పాలనకు ముగ్ధులై అవంతి సమక్షంలో 98వ వార్డు నాయి బ్రాహ్మణ సామాజిక వర్గం వారు వైసిపి పార్టీలో చేరారు. గురువారం ఉదయం అవంతి ఇంటి వద్ద పార్టీలో చేరిన వారిని ముత్తంశెట్టి శ్రీనివాసరావు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో భీమిలి నియోజకవర్గంలో వైసిపి జెండా ఎగిరేలా అవంతి గెలుపే లక్ష్యంగా బాధ్యతతో పని చేస్తామని నూతనంగా చేరిన వారు ముక్తకంఠంతో చెప్పారు.

నేడు ఇండియా కూటమి సీపీఎం అభ్యర్థి జగ్గు నాయుడు నామినేషన్

విశాలాంధ్ర - గాజువాక: ఇండియా కూటమి (కాంగ్రెస్, సిపిఐ, ఆప్, పార్టీలు) బలపరిచిన గాజువాక అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా కామ్రేడ్ మరడాన జగ్గునాయుడు శనివారం ఉదయం నామినేషన్ వేయనున్నారు. ఈ నామినేషన్‌కు ముందుగా ఉదయం 9 గం.లకు కొత్త గాజువాక జంక్షన్ నుండి పాత గాజువాక జంక్షన్ వరకు భారీ ప్రదర్శన జరుగుతుంది. ఈ నామినేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ వి.శ్రీనివాసరావు, ఎస్.పుణ్యవతి, సిహెచ్ నరసింగరావు, కే.లోకనాథం, సిపిఐ పార్టీ రాష్ట్ర నాయకులు ఎజే స్టాలిన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గొంప గోవిందరాజు, ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర నాయకులు సీరా రమేష్, కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి పి.సత్యారెడ్డి పాల్గొంటారని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్‌కేఎస్వీ కుమార్ ఒక ప్రకటనలో కోరారు.

ఇండియా కూటమిని గెలిపించుకుందాం

విశాలాంధ్ర - మల్కాపురం: పారిశ్రామిక ప్రాంతం పరిధి 61వ వార్డు ప్రకాష్ నగర్ ఏడుగుళ్లు వద్ద కాంగ్రెస్ కార్యాలయంలో సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్ ఆమ్ ఆద్మీ ఇండియా కూటమి జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సీపీఐ పార్టీ పశ్చిమ నియోజకవర్గం సహాయ కార్యదర్శి గుడాల రాంబాబు అధ్యక్షత వహించారు. అనంతరం ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి, పశ్చిమ నియోజకవర్గం ఎన్నికల ఇన్చార్జి జి.ఎస్.జె.అచ్యుతరావు మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను నరేంద్ర మోడీ, అంబానీ, ఆదానికి కారు చౌకగా కట్టబెడుతున్నారన్నారు. వీటన్నిటిని ఎదుర్కోవాలంటే ఇండియా కూటమి పశ్చిమ నియోజకవర్గం సిపిఐ అభ్యర్థి విమలను గెలిపించుకోవాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీగా పోటీ చేస్తున్న సత్యనారాయణరెడ్డిని గెలిపించుకోవాలన్నారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ పరం కాకుండా ఉండాలంటే ప్రజలందరికీ సమాన అవకాశాలు కావాలంటే ఇండియా కూటమిని గెలిపించాలని ప్రజలకు వివరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియదాసు, రజియా బేగం, ఎం.వెంకటరమణ, నూకరాజు, ఎర్రయ్య, శ్రీనివాసు, సిపిఎం పార్టీ మల్కాపురం జోన్ కార్యదర్శి పైడిరాజు, కే పెంటారావు, సీపీఐ పశ్చిమ నియోజకవర్గం కార్యదర్శి కాండ్రేగుల సత్యాంజనేయ, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు జేవీ ప్రభాకర్, మహిళా సంఘం నాయకులు జి.జయ, ఎస్.లక్ష్మి, విశాఖపట్నం కాంట్రాక్ట్ లేబర్ యూనియన్ నాయకులు కే.సత్యనారాయణ రెడ్డి, బి.తిరుపతి, డి.గోపాలరావు, సీపీఐ సీనియర్ కామ్రేడ్ యూనియన్ సూరిబాబ పాల్గొన్నారు.

అంతః కరణకు తెలుసు కానీ.......

విశాలాంధ్ర - సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి వార్షిక తిరు కళ్యాణం శుక్రవారం జరగనుంది. ఆలయ సంప్రదాయం ప్రకారం స్వామివారి తిరు కళ్యాణం కంటే ముందు రథోత్సవం జరుగుతుంది. అయితే ఈసారి రథోత్సవం సమయంలో భక్తులు రథం తాడు పట్టుకుని లాగేందుకు వస్తుంటారు. అలా రథం లాగేటప్పుడు ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగకుండా పోలీస్ వారు దేవస్థానం అధికారులతో కలసి గాలి గోపురం ఎదురుగా ఇరు ప్రక్కల ఫుట్‌పాత్ వదిలేసి 45 అడుగులు వెడల్పు, అదికాస్తా ఒక్కో ప్రక్క 7 అడుగులు విడిచి పెట్టి భారికేడ్ వేశారు. అంటే ప్రస్తుతం ఉన్న వెడల్పు 31 అడుగులు. అదేవిధంగా పాత పి.ఆర్.ఓ ఆఫీస్ వైపు ఫుట్ పాత్ మధ్య వెడల్పు 60 అడుగులు. ఇరు ప్రక్కల ఒక్కో ప్రక్క సుమారు 9 అడుగులు ఖాళీ విడిచి పెట్టి భారికేడ్ వేశారు. అందువల్ల రథం లాగేందుకు, జోడు భద్రాల వైపు రథం తిప్పటానికి ఇబ్బంది కలుగుతుందని భక్తులు అంటున్నారు. అదేవిధంగా రథసారధి కూడా దేవస్థానం అధికారులకు రథం లాగటానికి, తిప్పటానికి కష్టం అన్నారు. దేవస్థానం అధికారులకు తెలిసి కూడా మొత్తం భారాన్ని పోలీస్‌లకు అప్పగించటం ఎంతవరకు సమంజసం అంటున్నారు. ఓ పోలీస్ ఉన్నతాధికారి అయితే నేను ఫలానా దేవస్థానంలో అలా చేశాను ఇలా చేశాను అని మనకెందుకు అంతా నేను చేసుకుంటాను అని దేవస్థానం అధికారులతో అన్నారట. ఉత్సవం హిట్ అయితే ఫలితం ఇతర శాఖల వాడిదా ఫట్ అయితే దేవస్థానం వాడిదా అని భక్తులు అంటున్నారు. గత ఏడాది చందన యాత్రలో జరిగిన లోపం అంతా ఎవరిదో జిల్లా యంత్రాంగం అంతః కరణకు తెలుసు కానీ తప్పు మొత్తం ఇంకో శాఖపై నెట్టేసి నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరి స్తున్నారు. ఈ విషయంపై మీడియాకు తెలియగానే బారికే డ్లను తొలగించేందుకు అధికారులు సన్నాహాలు చేశారు.

అప్పన్న తిరు కళ్యాణానికి తరలిరండి

విశాలాంధ్ర-సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి వార్షిక కళ్యాణ మహోత్సవాన్ని 19వ తేదీ చైత్ర శుద్ధ ఏకాదశి రోజున అంగరంగ వైభవంగా జరపడానికి సన్నహాలు పూర్తి అయ్యాయి. సింహగిరిపై రాజ గోపురం ఎదురుగా కళ్యాణ మండపంలో ఏర్పాటు చేశారు. రథోత్సవానికి దేవస్థానం అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్ గజపతిరాజు, ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.శ్రీనివాసమూర్తి, స్థానాచార్యులు శ్రీమాన్ టి.రాజగోపాల్, ప్రధాన అర్చకులు గూడపత్తి శ్రీనివాసచార్యులు, ఇతర అధికారులు, వైదిక పెద్దలు పెద్ద ఎత్తున భక్తులు ఈ కళ్యాణంలో పాలుపంచుకుంటారు. ఈ సందర్భంగా భక్తులకు ముత్యాల తలంబ్రాలు అందజేస్తారని ఈవో శ్రీనివాసమూర్తి తెలియజేశారు. ఉత్సవము రాత్రి 6:30 నుండి 7:30 వరకు జరుగుతుందన్నారు. రథోత్సవము ఎదురు సన్నాహోత్సవం పూర్తయిన పిదప స్వామివారి అలంకరణ పూర్తి చేసుకుని రాత్రి 8:30 నుండి సాంప్రదాయ పద్ధతిన రథోత్సవమును ప్రారంభమగుతుందన్నారు. భక్తుల సౌకర్యార్థం కొండపై పిఆర్‌ఓ ఆఫీస్ వద్ద మజ్జిగ సదుపాయం ఏర్పాటు చేసినట్టు తెలిపారు. కళ్యాణం రోజున భక్తుల సౌకర్యార్థం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు 5000 మందికి సహపంక్తి భోజనం ఏర్పాటు చేసినట్టు తెలిపారు. భక్తులు స్వామివారి కల్యాణ వేడుకలో పాల్గొని స్వామివారి కృపకు ప్రాత్రులు కాగలరని ఈవో శ్రీనివాస్ మూర్తి తెలియజేశారు.

అక్రమంగా మట్టి తరలిస్తున్న లారీలు పట్టివేత

విశాలాంధ్ర - పద్మనాభం: రేవిడి జంక్షన్ వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా మట్టి తరలిస్తున్న నాలుగు లారీలను

పట్టుకున్నట్టు పద్మనాభం పోలీసులు తెలిపారు. ఈ నాలుగు లారీల ద్వారా తరలిస్తున్న మట్టికి ఎటువంటి అనుమతులు లేవని సదురు వాహనదారులు తెలియజేయగా వాహనాలను సీజ్ చేసినట్టు తెలిపారు. అక్రమ మట్టి తరలింపుపై తగు చర్యల నిమిత్తం మండల మేజిస్ట్రేట్ తహశీల్దార్‌కు అప్పగించినట్టు పేర్కొన్నారు.

గణబాబుకు మద్దతుగా మహిళా సేవా సంఘం

విశాలాంధ్ర - గోపాలపట్నం: గ్రేటర్ విశాఖ 92వ వార్డు, పద్మనాభ నగర్ గ్రామానికి చెందిన మహిళా సేవా సంఘం గౌరవ అధ్యక్షులు నందవరపు సోములు ఆధ్వర్యంలో గణబాబు నివాసంలో కలసి ఆయనకు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి టీడీపీ గెలుపు అవసరమని ఈ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో ముంచేసిందన్నారు. సంక్షేమ పథకాలు గోరంత ఇచ్చి, కొండంత గొప్పలు చెప్పుకుంటుందని అన్నారు. కూటమి అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా మహిళా అధ్యక్షురాలు కట్టా కనకలక్ష్మి మాట్లాడుతూ గత ఐదేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి అభివృద్ధికి నోచుకోక వెనుకబడిపోయిందని, ఇచ్చిన హామీల్లో కొన్ని మాత్రమే నెరవేర్చి మిగిలిన వాటిని తుంగలో తొక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సేవా సంఘం గౌరవ అధ్యక్షులు నందవరపు సోములు, మహిళా మండలి అధ్యక్షులు కట్ట కనక లక్ష్మి, ఎస్.ఎల్.ఎఫ్. లీడర్ ఏ.నాగమణి (నిత్య), స్థానిక నాయకులు కట్ట పెంటయ్య, కంపర నర్సింగరావు పాల్గొన్నారు.

జాతరలా గంటా నామినేషన్ ఘట్టం

విశాలాంధ్ర - భీమిలి: భీమిలిలో గురువారం జరిగిన అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు నామినేషన్ ర్యాలీ జనసంద్రాన్ని తలపించింది. నియోజక వర్గంలోని భీమిలి, పద్మనాభం, ఆనందపురం, మధురవాడ, సింహాచలం తదితర ప్రాంతాల నుంచి భారీగా తరలి వచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలతో పట్టణంలోని రోడ్లన్నీ పసుపుమయమయ్యాయి. పార్టీ శ్రేణులు సహా గంటా శ్రీనివాసరావు మిత్రులు, శ్రేయోభిలాషులు స్వచ్ఛందంగా హాజరయ్యారు. జన సందోహాన్ని నియంత్రించడానికి పెద్ద ఎత్తున పోలీసులను మోహరించారు. ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లిన గంటా మూడు సెట్ల నామినేషన్ పత్రాలు రిటర్నింగ్ ఆఫీసర్‌కు సమర్పించారు. గంటా వెంట టీడీపీ ఇన్‌చార్జి కోరాడ రాజబాబు, జనసేన పార్టీ ఇన్‌చార్జి పంచకర్ల సందీప్, బుజ్జిరాజు తదితరులు ఉన్నారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని గంటాకు మద్దతు తెలిపారు. భీముని పట్నం నియోజకవర్గంలో 62 పంచాయతీల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

మోతీలాల్ ఓస్వాల్ ఎన్సీడిలు ప్రకటన

విశాలాంధ్ర - విశాఖపట్నం: మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీస్ లిమిటెడ్ ఫేస్ వాల్యూ కలిగిన సెక్యూర్డ్ రీడీమబుల్ నాన్-కన్వర్టబుల్ డిబెంచర్స్ (ఎన్సీడిలు) పబ్లిక్ ఇష్యూను ప్రారంభి స్తున్నట్లు ప్రకటించింది. రూ.1,000 చొప్పున రూ.500 కోట్ల వరకు (బేస్ ఇష్యూ సైజు), గ్రీన్ షూ ఆప్షన్‌తో రూ.500 కోట్ల వరకు, సంచితంగా రూ.1,000 కోట్ల వరకు (ఇష్యూ) ఉంటుంది. ఎనిమిది సిరీస్ ఎన్సీడిలు స్థిర కూపన్‌లను కలిగి ఉంటాయి. వార్షిక, నెలవారీ, మెచ్యూరిటీ వడ్డీ ఎంపికలతో 24 నెలలు, 36 నెలలు, 60 నెలలు, 120 నెలల కాలవ్యవధిని కలిగి ఉంటాయి. ఎన్సీడిలకు ప్రభావవంతమైన వార్షిక దిగుబడి 8.85 శాతం సంవత్సరానికి నుండి 9.70శాతం సంవత్సరానికి ఉంటుంది. ఇష్యూ ఏప్రిల్ 23, 2024న తెరవబడుతుంది. మే 7, 2024న ముగుస్తుంది. ఈ ఇష్యూ ద్వారా సేకరించిన నిధులలో కనీసం 75 శాతం వర్కింగ్ క్యాపిటల్ అవసరాలు, ఇప్పటికే ఉన్న బాధ్యతలను తిరిగి చెల్లించడం కోసం ఉపయోగించబడుతుంది మిగిలిన మొత్తం సాధారణ కార్పొరేట్ ప్రయోజనాల కోసం ఉపయోగించబడుతుంది.

వందకు చేరిన గీతం ఆస్పత్రి ఉచిత వైద్యశిబిరాలు

విశాలాంధ్ర - మధురవాడ: మానవ సేవయే మాధవ సేవ పరమావధిగా చేసుకుని గీతం (గాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ) అటానమస్ డీమ్డ్ యూనివర్సిటీ ఆవరణలోని జిమ్సర్ (గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చి) గీతం దంత వైద్యకళాశాలలు ప్రజా సేవలో దూసుకుపోతున్నాయి. 2008లో ప్రారంభమైన ఈ సేవలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయ. 30వ వార్డులోని న్యూసాలిపేట రామాలయం వద్ద వైద్య శిబిరం నిర్వహించారు. 580 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ శిభిరానికి జిమ్సర్ ప్రో విసి డాక్టర్ పి.గీతాంజలి, హెడ్ ఆపరేషన్స్ డాక్టర్ కార్తిక్, మేనేజర్ ఆపరేషన్స్ డాక్టర్ అరుణ్‌నారాయణ్ ముఖ్యఅతిధిలుగా వ్యవహరించారు. పిఆర్వోలు రాజశేఖర్, ఎస్.శ్రీను శిబిరాన్ని పర్యవేక్షించారు.

40,482 మందికి ఉచిత సేవలు:

గీతం ఫౌండేషన్ స్వర్గీయ ఎం.వి.వి.ఎస్.మూర్తి సారధ్యంలో విస్తృతం చేసిన ఉచిత సేవలను నిరంతరామంగా కొనసాగిస్తున్నారు. ఈ ఏడాది జరిగిన వంద శిబిరాలలో 40,482 మందికి ఉచిత సేవలు అందించామని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. కార్యక్రమంలో గీతం జి-టెక్ డిప్యూటీ డైరక్టర్ సోంభట్ శాస్త్రి, గీతం స్కూల్ ఆఫ్ లా సీనియర్ ప్రొఫెసర్‌లు పాల్గొన్నారు.

టీడీపీలోకి అక్రమాని దంపతులు చేరిక

విశాఖ తూర్పు, భీమిలిలో మరింత జోష్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: వైసీపీ పార్టీలో సీనియర్ నేతగా ఉన్న వీఎంఆర్డీఏ చైర్మన్‌గా పనిచేసిన అక్రమాని విజయనిర్మల, ఆమె భర్త అక్రమాని వెంకట్రావు గురువారం టీడీపీ అధినేత చంద్రబాబు సమక్షంలో ఆ పార్టీలో చేరారు. 2019 ఎన్నికల్లో ఆమె వైసీపీ నుండి విశాఖ తూర్పు అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. 2024లో జరుగుతున్న ప్రస్తుత ఎన్నికల్లో విశాఖ తూర్పు నుంచి మళ్లీ టికెట్ తీవ్రంగానే ఇవ్వాలని పట్టుబట్టారు. టికెట్ దక్కకపోవడంతో గత కొన్ని రోజులుగా తీవ్ర మనస్తాపంతో ఉన్న అక్రమాని దంపతులు ఇద్దరు తాజాగా టీడీపీ పార్టీలో చేరారు. విశాఖ తూర్పులో ఎంపీ ఎంవివి సత్యనారాయణకు టికెట్ ఇవ్వడాన్ని తీవ్రంగానే వీరు మొదటి నుంచి వ్యతిరేకించారు. తూర్పులో టికెట్లు ఆశించిన ఎమ్మెల్సీ వంశీకృష్ణ జనసేనలో చేరగా, ఆయన ప్రస్తుతం దక్షిణ నియోజకవర్గం కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. ఇక అక్రమాని కూడా టికెట్ దక్కకపోవడంతో టీడీపీలో చేరడంతో తూర్పులో వైసీపీకి ఎదురుగాలి తప్పలేదని పరిశీలకులు భయపడుతున్నారు. మూడుసార్లు టీడీపీ ఎమ్మెల్యేగా గెలుపొందిన వెలగపూడి రామకృష్ణ బాబును ఢీకొనాలంటే ధన బలం ఒకటే సరిపోదని, కేడర్ బలం కూడా కావాలని, తూర్పులో యాదవ సామాజిక వర్గానికి చెందిన వీరు ఇద్దరు పార్టీ మారడంతో వైసీపీకి తీవ్ర ఇబ్బందులేనని ఆ పార్టీ కార్యకర్తలే అభిప్రాయపడుతున్నారు. ఇక అక్రమాని దంపతుల సొంత గ్రామమైన తాళ్లవలస భీమిలి నియోజకవర్గం కావడంతో, గతంలో మున్సిపల్ చైర్పర్సన్‌గా రాజకీయంగా పట్టు ఉందని చెప్పక తప్పదు.

ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో భీమిలి నుండి కూడా వైసీపీ టికెట్ ఆశించిన అక్రమానికి భీమిలిలో కూడా దక్కకపోవడంతో టిడిపిలో చేరడంతో ఇక భీమిలి టిడిపికి కొన్నంత బలం తోడైందని ఆ పార్టీ కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇటు తూర్పు అటు భీమిలిలో అక్రమాని వెంకట్రావు చక్రం తిప్పి తన కేడర్‌ను అంతా టిడిపి కూటమి అభ్యర్థుల గెలుపు కోసం తీవ్రంగానే కృషి చేస్తారని ఆ పార్టీ కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు.

ఆడారి ఆనంద్ విస్తృతంగా ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర - మర్రిపాలెం: పశ్చిమ నియోజకవర్గంలో ఆడారి ఆనంద్ కుమార్ విజయానికి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి, మద్దతు తెలియజేయాలని పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ సతీమణి ఆడారి మాలతి విజ్ఞప్తి చేశారు. విశాఖ ఎంపీ అభ్యర్థి డాక్టర్ బొత్స ఝాన్సీ లక్ష్మి, పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచార కార్యక్రమం 56వ వార్డులో జరిగింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా విశాఖ పశ్చిమ నియోజకవర్గం 56వ వార్డు ప్రాంతం గౌరీ నగర్, గోకుల్ నగర్ లో ఇంటింట ప్రచారం చేసారు. ఈమేరకు ప్రజలుతో కొంతసేపు ముచ్చటించారు. పశ్చిమ నియోజకవర్గం పరిధిలో ఉన్న పారిశ్రామిక ప్రాంత అభివృద్ధికి పాటుపడతానని ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ స్పష్టం చేశారు. 58వ వార్డు శ్రీహరిపురంలోని వార్డు కార్పొరేటర్ గులిగిందల లావణ్య, బూత్ కన్వీనర్ గొందేసి పెద సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింట ప్రచారం నిర్వహించారు. అన్నివర్గాల భవిష్యత్ బాగుండాలంటే వైసీపీ అధికారంలోకి రావాలని పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ సోదరి, యలమంచిలి మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రమా కుమారి అన్నారు. ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని చెప్పారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నందున ముఖ్య నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పశ్చిక నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ దిశా నిర్దేశం చేశారు. విజయమే లక్ష్యంగా కృషి చెయ్యాలని సూచించారు. పారిశ్రామిక ప్రాంతంలోని కొత్త నక్కవానిపాలెంలో వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో 60 వార్డు కార్పొరేటర్ పీవీ సురేష్, వార్డ్ అధ్యక్షులు ఆడారి హరీష్, ఇంచార్జ్ జి యల్ వి నరేష్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల ఆత్మీయ సమావేశం జరిగింది. రాబోయే సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన సన్నాహక సమావేశంలో నాయకులు, కార్యకర్తలకు పలు సూచనలు చేశారు.

చంద్రబాబు ఆదేశాలతో మాడుగుల వెళుతున్నా

మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి

విశాలాంధ్ర - పెందుర్తి: టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఆదేశాలతో మాడుగుల నియోజకవర్గంలో పోటీకి సిద్ధపడుతున్నానని మాజీ మంత్రి టిడిపి సీనియర్ నేత బండారు సత్యనారాయణమూర్తి తెలిపారు. పెద్ద సంఖ్యలో టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి పరవాడ మండలం, వెన్నెల పాలెంలోని తన ఇంటి నుండి భారీ ర్యాలీగా సింహాచలం చేరుకుని సింహాద్రి అప్పన్న ఆశీస్సులు అందుకున్న బండారు పెందుర్తి మీదుగా మాడుగుల వెళ్లారు. పెందుర్తి కూడలిలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆయనకు ఘన స్వాగతం పలికి, జయహో బండారు అంటూ నినదించారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ గత 40 ఏళ్లుగా ఈ ప్రాంత ప్రజలకు సేవలు చేశానని, వారి ఆదరణ అభిమానం ఎప్పటికీ మరిచిపోలేనని పేర్కొన్నారు. పొత్తులో భాగంగా పెందుర్తి జనసేనకు కేటాయించడంతో తనను మాడుగుల నుండి పోటీ చేయాలని చంద్రబాబు ఆదేశించినట్లు వెల్లడించారు. మాడుగుల నియోజక వర్గంలోని మేడిచర్ల అలమండ తన అమ్మమ్మ ఊరు కావడంతో ఆ నియోజ కవర్గంలోని ప్రజలు అందరితోనూ తనకు సత్సంబంధాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఆయన వెంట టిడిపి రాష్ట్ర కార్యదర్శి బండారు అప్పలనాయుడు, మండల పార్టీ అధ్యక్షులు కరకదేముడు, వార్డు అధ్యక్షులు వేగి పరమేశ్వరరావు, పలువురు సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు ఉన్నారు.

87వ వార్డులో గుడివాడ హేమ గౌరీ ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: 87వ వార్డు గణేష్ నగర్ సచివాలయం పరిధి, కణితి విశ్వబ్రాహ్మణ వీధి సామజిక భవనంలో వార్డు ఇంచార్జ్ కోమటి శ్రీనివాస రావు ఆధ్వర్యంలో రాష్ట్ర ఐ.టీ, పరిశ్రమల శాఖ మాత్యులు గుడివాడ అమర్నాథ్ సతీమణి గుడివాడ హేమ గౌరీ ఎన్నికల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాణ్యమైన విద్యా, వైద్యం, సచివాలయం వ్యవస్థ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందాలంటే జగన్మోహన్ రెడ్డిని ముఖ్య మంత్రిగా గెలిపించుకోవాలని కోరారు. యం.యల్.ఏ అభ్యర్థిగా గుడివాడ అమర్నాథ్‌ని, యం.పీగా బొత్స ఝాన్సీని ఫ్యాన్ గుర్తు మీద ఓటు వేసి గెలివించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొమ్మోజు శేషు, సామోజు నాగేశ్వరావు,కోమటి రమాదేవి, శృంగవరపు బ్రమ్మాజీ, శీరం పాపారావు వడ్లపూడి ఈశ్వరావు,పాలిశెట్టి సత్యనారాయణ, బొడ్డేటి మోదీనాయుడు, మార్పు శేషు, చిత్రాడ రాజు, వంద్రసి వెంకటరావు, గెద్దాడ చిన్న అప్పన్న, కాండ్రేగుల రమణ,బెల్లంకొండ తిలక్ రాజు, వర్రె రాజు,గాలి నూకరాజు, కాండ్రేగుల కనకలక్ష్మి, కర్ణం లక్ష్మి, సబ్బవరపు పార్వతి, బుగిది రామలక్ష్మి, గాలి రమణమ్మ, మజ్జి పుష్పకుమారి, మందపాక రమారాణి, జ్యోతి, స్వాతి, సారిపల్లి దేవుడు, కొప్పుల రమేష్, కోనేటి పారిపల్లి,సునీల్, కొత్తపల్లి సత్యనారాయణ, సామోజు నరేంద్ర, రాజబాబు, శృంగవరపు బ్రాహ్మిణి, కొమ్మోజు భాగ్యలక్ష్మి, కుంచ చంద్రమ్మ ల్, రుక్షనా, చొప్ప దేవమ్మ, రాజబాబు, దొడ్డి బుజ్జి, బొడ్డ సూరిబాబు, చొప్ప శ్రీనివాస్, దాక కృష్ణ,సారిపల్లి రాంబాబు,లిఖిత పూడి శ్రీరామ మూర్తి, చినిగే ఇశ్రాయేలు, బొడ్డు సుమంత్, బంధం పరదేశీ, చట్టి రాము, సోక్కర రమణ, కర్రీ అంజి, కర్రీ రాంబాబు,క కాండ్రేగుల మనోహర్, అరంగి రంజిత్, గణేష్ నగర్ సచివాలయం పరిధిలోని కాలనీ వాసులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ నాయకులతో

ఆత్మీయ సమావేశంలో కె.కె.రాజు

విశాలాంధ్ర బ్యూరో -విశాఖపట్నం: వచ్చేనెల 13వ తేదీ జరగబోయే ఎన్నికల నేపథ్యంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజుకి మద్దతు తెలియజేస్తూ ఉత్తర నియోజకవర్గ పరిదిలో గల ఎస్సీ ఎస్టీ సంఘాలు నాయకుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి విలువలు ఇస్తూ ఆయన ఆశయాలు అనుగుణంగా ఎస్సీ ఎస్టీ దళిత వర్గాల కోసం మన ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలను అందజేయడమే కాకుండా అన్ని రకాల పదవులలో వారికి సముచిత స్థానం కల్పించారని అన్నారు ఈ కార్యక్రమంలో ఉత్తర నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు, జీవీఎంసీ ఫ్లోర్ లీడర్, ఎన్నికల పరిశీలకులు బాణాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కే కే రాజుకి మద్దతు తెలియజేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ సభ్యులు

ఈ ఎన్నికల్లో విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యేగా పోటీ చేయుచున్న కె కె రాజుకి రామా టాకీస్ సమీపంలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ (అంబేద్కర్ భవన్) సభ్యులు మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ భవన్ ప్రెసిడెంట్ జె.వెంకట ప్రభాకర్, జాయింట్ సెక్రెటరీ జె.ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఈజీ సూపర్ ప్రీమియం శ్రేణిని ప్రవేశపెట్టిన ఈఎల్జీఐ

విశాలాంధ్ర - విశాఖ సిటీ: ప్రపంచంలోని ప్రముఖ ఎయిర్ కంప్రెసర్ తయారీదారులలో ఒకటి గా ఉన్న ఈఎల్జీఐ ఎక్విప్మెంట్ ఇది ఆయిల్-లూబ్రికేటెడ్ స్క్రూ ఎయిర్ కంప్రెసర్‌ల యొక్క ప్రఖ్యాత ఈజీ సిరీస్ పోర్ట్‌ఫోలియో, ఈజీ సూపర్ ప్రీమియం శ్రేణిని ప్రవేశపెట్టింది. ఈ కొత్త మెషీన్‌లు కంప్రెస్డ్ ఎయిర్ టెక్నాలజీలో చెప్పుకోదగ్గ పురోగతిని సూచిస్తాయి. 90-110 కే దబ్ల్యు కంప్రెసర్ సిరీస్లో తక్కువ జీవితకాల ఖర్చులతో వినియోగదారులకు 15 శాతం వరకు గణనీయమైన శక్తి సామర్థ్య లాభాలు, ఉత్తమ తరగతి వారంటీ పనితీరును అందిస్తాయి. ఈఎల్జీఐ ఈజీ సూపర్ ప్రీమియం శ్రేణి యూనిట్లు నిరూపితమైన ఎస్ వి ప్రొఫైల్‌ను కలిగి ఉన్న రీడిజైన్ చేయబడిన రెండు-దశల ఎయిర్‌ఎండ్‌లను కలిగి ఉంటాయి,

పోస్టల్ బ్యాలెట్

వినియోగించుకోండి

విశాలాంధ్ర - ఆనందపురం: పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఇంటి వద్ద నుండి ఓటు హక్కు వినియోగించుకోవచ్చు అని తహశీల్దార్ హేమంత్ కుమార్ అన్నారు. ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు 85 సంవత్సరాలు దాటిన వయోవృద్ధులు అలాగే వికలాంగులకు ఇంటి వద్దనే పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే విధంగా ఫారం 12 ఉపయోగించుకోవచ్చు అని, బిఎల్‌వో ద్వారా అప్లికేషన్ అందజేస్తామని మండల తాసిల్దార్ హేమంత్ కుమార్ తెలిపారు. గురువారం వేములవలస, ఆనందపురం, లోడగలవానిపాలెం, శొంటియాము, గండిగుండం, పంచాయతీలలో తిరిగి ఇరువురికి ఓటుపై అవగాహన కల్పించి అవకాశం మేరా ఇంటి వద్దనే ఓటు వేసుకొని అవకాశం ఉందని లేదా మీ యొక్క ఓటు హక్కును పోలింగ్ సెంటర్లలో ఉపయోగించుకోవచ్చని తెలిపారు.

విశాఖ అభివృద్ధి చెందాలంటే జగన్ ముఖ్యమంత్రి కావాలి

వైసీపీ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ

విశాలాంధ్ర - విశాఖ సిటీ: విశాఖ బీచ్‌లో మార్నింగ్ వాకర్స్ కోసం అవసరమైన సదుపాయాలు కల్పించడానికి, విశాఖపట్టణ సమగ్ర అభివృద్ధికి తాను ఎల్లవేళలా కృషి చేస్తానని మాజీ ఎంపి, వైయస్ఆర్ కాంగ్రెస్ విశాఖ లోకసభ అభ్యర్థి బొత్స ఝాన్సీ అన్నారు. గురువారం వేకువజామునే ఆర్కె బీచ్ లో మార్నింగ్ వాక్ చేస్తున్న ప్రజలను కలుసుకుని ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. చిన్నపిల్లలు,యువత, వృద్ధులు, ఇలా అన్ని వయసుల వారితో ఆత్మీయంగా మాట్లాడుతూ మార్నింగ్ వాకర్స్ నే కాకుండా, అక్కడ చిరువ్యాపారులతోనూ ముచ్చటిస్తూ, ప్రభుత్వ పథకాలు వారికి అందాయా లేదా అన్న విషయాన్ని వాకబు చేస్తూ, వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుంటే విశాఖ అభివృద్ధి శరవేగంగా సాగుతుందని భరోసా ఇచ్చారు. పరిపాలనా వరంగా విశాఖ పట్టణాన్ని తీర్చిదిద్దుకుని, ఉత్తరాంధ్ర పురోభివృద్ధికి, యువతకు మరిన్ని అవకాశాలు రావాలంటే వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీని గెలుపించుకోవల్సిన అవసరం చాలా ఉందని నొక్కి చెప్పారు. ఈ సందర్భంగా మార్నింగ్ వాకర్స్ , బీచ్ లో కొత్త దనం ఉట్టిపడేలా, ఎయిర్ పోర్టు సమీపంలో ఉన్నట్లుగా పెద్ద జాతీయ పతాకాన్ని నెలకొల్పాలని సూచించగా, మంచి ఆలోచన అంటూ బొత్స ఝాన్సీ కితాబునిచ్చి, ఎంపిగా ఎన్నికయ్యాక ఈ అంశంలో చొరవ చూపుతానని హామీ ఇచ్చారు. కొంత మంది నడి వయసు లోని వాకర్స్ తో మాట్లాడుతూ, తాను విశాఖలో పుట్టానని, ఆంధ్ర యూనివర్శిటీ తనకున్న అనుబంధాన్ని వివరిస్తూ, పుట్టిన ప్రాంతానికి సేవ చేసుకునే అవకాశం కల్పించాలని అభ్యర్థించారు. ఇక్కడే టీకొట్టు నిర్వహిస్తున్న కోటేశ్వరావును పలకరించగా, కుటుంబ పోషణకు సరిపడా ఆదాయం వస్తోందా అని అడిగితే గౌరవ ప్రదంగా నిర్వహించుకునే స్థాయిలో ఆదాయం వస్తోందని జవాబిచ్చారు. వైయెస్ ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల ద్వారా ఏమైనా లబ్ధి జరిగిందా, ఇళ్లు ఏమైనా ఇచ్చారా అని తనకు స్థలం ఇచ్చారని, సొంతగా ఇళ్లు కట్టుకోలేమని చెపితే ప్రభుత్వమే కట్టిస్తున్నదని పనులు జరుగుతున్నాయని కోటేశ్వరరావు అన్నారు. ఇంత మంచి చేసిన వైయస్ జగన్ ప్రభుత్వానికి అండగా ఉండాలని విజ్ఞప్తి చేస్తూ బొత్స ఝాన్సీగారు ముందుకు కదిలారు. అలాగా వాకింగ్ చేస్తూ కాసేపు సేద తీరుతున్న వృద్ధులకు తనను పరిచయం చేసుకుని, రానున్న ఎన్నికల్లో తనకు మద్దతు ఇవ్వాలంటూ విజ్ఞప్తి చేశారు. విశాఖలోనే నివసిస్తూ, మార్నింగ్ వాక్ కు వచ్చిన ఉత్తరభారత ప్రాంత ప్రజలతోనూ కలగలుపుగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారి నేతృత్వంలో విశాఖలో జరిగిన అభివృద్ధిని వివరించి, ప్రభుత్వానికి మద్ధతు పలకాలంటూ వినమ్ర పూర్వకంగా అభ్యర్థించారు.

జగనన్నను ముఖ్యమంత్రిగా ఆశీర్వదించండి

తూర్పు ఎన్నికల ప్రచారంలో ఎంవివి సత్యనారాయణ

విశాలాంధ్ర - విశాఖ సిటీ: రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఏపీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని వైసీపీ తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవివి సత్యనారాయణ అన్నారు. ఈ మేరకు 92వరోజు గురువారము మద్దిలపాలెం ఆటోమొబైల్ జంక్షన్, రామాలయం వీధి, పెద్దనుయ్యి ప్రాంతాలలోనుండి వార్డ్ కార్పొరేటర్ గుడ్ల విజయసాయి సత్యారెడ్డి తో కలిసి పాదయాత్ర నిర్వహించారు. మాట్లాడుతూ విశాఖ పరిపాలన రాజధానికి సీఎం జగనన్న కట్టుబడి ఉన్నారన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ గెలిచిన తరువాత విశాఖలోనే సీఎం ప్రమాణ స్వీకారం ఖచ్చితంగా ఉంటుందన్నారు. జగనన్న నిర్ణయాలు ఉత్తరాంధ్ర అభివృద్ధికి తోడ్పడతాయని, చంద్రబాబు ఏనాడూ ఉత్తరాంధ్రను పట్టించుకోలేదు అని అన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రతి ఒక్కరు కూడా ఏపీ సీఎం జగనన్నకు మద్దతు తెలపాలని అన్నారు.

పెదజాలరిపేట నుండి వార్డ్ వైసీపీ ఇంచార్జి సూరాడ వెంకట లక్ష్మి దాస్‌తో కలిసి పాదయాత్ర నిర్వ హించారు. అనంతరం మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో అన్ని వర్గాల వారికి అండగా నిలిచారన్నారు. ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో సంక్షేమాలు కొనసాగాలంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నా రు. రానున్న ఎన్నికల్లో ప్రజలు ఏకపక్షంగా "ఫ్యాన్" గుర్తుపై ఓటు వేసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలుపునకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ఓటు హక్కు వినియోగంపై మల్టీమీడియా ప్రచారాన్ని ప్రారంభించిన బంగూర్ సిమెంట్

విశాలాంధ్ర - విశాఖ సిటీ: దేశంలోని ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా స్ఫూర్తినిస్తూ కొత్త మల్టీమీడియా ప్రచారాన్ని బంగూర్ సిమెంట్ ప్రారంభించింది. 'ఓట్ సాలిడ్, దేశ్ సాలిడ్' అనే ఈ ప్రచారం, దేశాన్ని మరింత పటిష్టంగా చేయడంలో ప్రతి వ్యక్తి ఓటు యొక్క విలువను వెల్లడిస్తుంది. ఈ ప్రచారం వినూత్నమైనది ఎందుకంటే ఇది ప్రముఖ బాలీవుడ్ స్టార్ సన్నీ డియోల్ నటించిన మునుపటి బ్రాండ్ లాంచ్ ప్రచారానికి సీక్వెల్ గా ఇది వచ్చింది. 'ఓట్ సాలిడ్, దేశ్ సాలిడ్' అన్నది ప్రచారంలోని కీలక సందేశం. మీరు పటిష్టమైన ఇంటిని నిర్మించడంలో బంగూర్ సిమెంట్ సహాయం చేసినట్లే, మీరు మీ ఓటు హక్కును వినియోగించుకోవడం ద్వారా పటిష్టమైన దేశాన్ని నిర్మించడంలో సహాయపడగలరనే సందేశం ఇది అందిస్తుంది. డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ డాట్ బంగూర్ సిమెంట్ డాట్ కామ్‌లో "ఓటు వేయాలనే ఉద్దేశ్యం" తెలుపమని ప్రజలను కోరుతోంది.

ముమ్మరంగా బిజెపి ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర - పెందుర్తి: భారతీయ జనతా పార్టీ నాయకులు పెందుర్తి నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగిస్తున్నారు. ఆ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ గొర్లే రామునాయుడు పర్యవేక్షణలో పార్టీ నాయకులు కార్యకర్తలు ఇటు వార్డుల్లోను, అటు గ్రామాల్లోనూ ఇంటింటి ప్రచారం చేస్తున్నారు. జీవీఎంసీ 97 వార్డు చాణక్య నగర్ లో బిజెపి సీనియర్ నాయకుడు కోనమంగయ్య నాయుడు, పార్టీ జిల్లా కార్యదర్శి పురిజాల బాలసుబ్రమణ్యం పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికి తిరిగి బిజెపి కరపత్రాలు పంపిణీ చేశారు. అనకాపల్లి ఎంపీగా సీఎం రమేష్ నాయుడు, పెందుర్తి ఎమ్మెల్యేగా పంచకర్ల రమేష్ బాబులను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అలాగే సబ్బవరం మండల పార్టీ అధ్యక్షుడు గొంప నర్సింగరావు ఆధ్వర్యంలో బిజెపి నాయకులు కార్యకర్తలు బాట జంగాలపాలెంలో గడపగడపకు బిజెపి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అజయ్ నగర్ లో పర్యటించి ఉపాధి హామీ కూలీలతో మాట్లాడి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను వివరించారు.

29వ వార్డులో యువనేత సందీప్ ప్రచారం

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: స్థానిక 29వ వార్డు పరిధిలో గల నియోజకవర్గ కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ కుమారుడు సందీప్ గురువారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. దక్షిణ నియోజకవర్గం కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్‌కి వేసే ప్రతి ఓటు అభివృద్ధికి మలుపు అని పిలుపునిచ్చారు. వార్డులోని సూర్య హాస్పిటల్, మహారాణిపేట ప్రాంతంలో ప్రచారం నిర్వహించారు. స్థానిక నాయకులతో కలిసి ఆయా ప్రాంతాల్లో ప్రజలను నేరుగా కలిసి గాజు గ్లాస్ గుర్తుపై తన తండ్రి వంశీకృష్ణకి, సైకిల్ గుర్తుపై ఎంపీ అభ్యర్థి భరత్‌కి ఓటు వేసి గెలిపించాలని కోరారు. నియోజకవర్గంలో ప్రతి సమస్యను పరిష్కరిస్తారని వంశీకి ఒక అవకాశం ఇవ్వాలని ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో స్థానిక జనసేన, టీడీపీ, బీజేపీ నేతలు పాల్గొన్నారు.

విశాఖలో వెసువియస్ కొత్త ఫ్లక్స్ ప్లాంట్ ప్రారంభం

విశాలాంధ్ర - విశాఖ సిటీ: రిఫ్రాక్టరీ పరిశ్రమలో ప్రపంచంలోనే అగ్రగామిగా ఉన్న వెసువియస్, విశాఖపట్నంలో కొత్త మోల్డ్ ఫ్లక్స్ తయారీ ప్లాంట్‌ను ప్రారంభించింది. స్టీల్ ప్లాంట్‌లలో నిరంతర కాస్టింగ్ ప్రక్రియలో ముఖ్యమైన భాగం అయిన ఫ్లక్స్‌కు పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడానికి ఈ ప్లాంట్ ఏర్పాటు చేయబడినది. లండన్‌లో ప్రధాన కార్యాలయం కలిగిన వెసువియస్ గ్రూప్ యొక్క చీఫ్ ఎగ్జిక్యూటివ్ పాట్రిక్ ఆంద్రీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతూ కొత్త అత్యాధునిక ఫ్లక్స్ తయారీ కేంద్రాన్ని ప్రారంభించడం మాకు సంతోషంగా ఉందన్నారు. వినియోగదారులు, మార్కెట్ అవసరాలను తీర్చాలనే మా నిరంతర ప్రయత్నాలకు ఇది నిదర్శనం అన్నారు. భారతదేశంలో మా వృద్ధి , పెట్టుబడి ఆధారంగా, మేము ముందుగా పేర్కొన్న రూ. 500 కోట్ల పెట్టుబడి ప్రణాళికలను అధిగమించి రాబోయే కొన్ని సంవత్సరాల్లో రూ.1,000 కోట్ల పెట్టుబడి పెట్టాలని మేము భావిస్తున్నాము" అని అన్నారు.

భీమిలి ప్రజలు పట్టాబిషేకం మళ్లీ అవంతికే...

మూడోసారి హ్యాట్రిక్‌గా విజయం సాధిస్తారు....

విశాలాంధ్ర - మధురవాడ: అలుపెరగని పాదాలతో అడగడుగునా గడప గడపను తట్టి ప్రతీ ఒక్కరిని కలిసి ఫ్యాన్ గుర్తుపై ఓటేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని 29వ రోజు కూడా అవంతి ఎన్నికల ప్రచారం సాగించారు. ఎన్నికల ప్రచారంలో బాగంగా భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావుకి రాష్ట్ర నగరాల కార్పోరేషన్ చైర్మన్ పోతిన శ్రీను ఆధ్వర్యంలో తీన్మార్ మోతలతో - అడుగడుగునా మంగళ హారతులతో జై జగన్ జై అవంతి అంటూ నినాదాలతో వైసిపి శ్రేణులు, కార్యకర్తలు, ప్రజలు సాదర స్వాగతం పలకడం జరిగింది. అవంతి మాట్లాడుతూ కత్తి మీద సాము లాంటి ఇదే భీమిలిలో ప్రజలు నన్ను రెండు మార్లు ఆషామాషీగా గెలిపించలేదని, నిరంతరం ప్రజలు మధ్య ఉండి వారికి అవసరమయ్యే సేవలు అందించాలన్నదే లక్ష్యంతో భీమిలి ప్రజల పట్ల అంకిత భావంతో పని చేయడం వల్లనే ప్రజలు నాకు ఎప్పుడూ మద్దతు పలుకుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ 7వ వార్డు వైసిపి శ్రేణులు, సచివా లయం కన్వీనర్లు, గృహ సారథులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.